మెట్‌పల్లి: పోలీస్ స్టేషన్‌లో ఉన్న బీఆర్ఎస్ నాయకులు

కోరుట్ల రూరల్: పోలీస్ స్టేషన్‌లో..

మల్యాల: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో..

ముందస్తు అరెస్టులు

- హైదరాబాద్ వెళ్లకుండా బీఆర్ఎస్ నాయకులకు పోలీసుల అడ్డంకులు
- ఠాణాల్లోనే నిరసన వ్యక్తం చేసిన గులాబీ శ్రేణులు

రాష్ట్ర రాజధానిలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ గూండా గిరికి నిరసనగా, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి మద్దతుగా జిల్లా నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు సన్నద్ధమైన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు గురువారం అర్ధరాత్రి నుంచే అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. శుక్రవారం సాయంత్రం సొంత పూచీకత్తుపై విడిచి పెట్టారు.

మెట్‌పల్లి/జగిత్యాల రూరల్/మల్యాల/పెగడపల్లి/ వెల్గటూర్/ మల్లాపూర్/ ఇబ్రహీంపట్నం / కథలాపూర్/ రాయికల్ / మేడిపల్లి / కోరుట్ల రూరల్ , సెప్టెంబర్ 13: మెట్‌పల్లి పట్టణంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, కౌన్సిలర్లు అంగడి పురుషోత్తం, బంగారుకాళ్ల కిశోర్, నాయకుడు ఆకుల ప్రవీణ్, తదితరులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. జగిత్యాల రూరల్ మండలం చలిగల్ గ్రామానికి చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆసీఫ్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు పూదరి శ్రీనును పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. మల్యాల మండలంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగం శ్రీనివాస్, నాయకులు బద్ధం తిరుపతిరెడ్డి, సామల దేవరాజం, బాలె సంజీవ్, కొంక నర్సయ్య, గడ్డం రాజేశం, సంగ సత్యనారాయణ, పూడూరి చందు, మనుగూరి రంజిత్‌ను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. కొడిమ్యాల మండలంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశ్‌గౌడ్, నాయకులు అంకం రాజేశం, సల్మాన్, మొగిలిపాలెం రమేశ్, కొత్తూరి స్వామి, కాయితి రాజు, బైరి వెంకట్, రాచకొండ చంద్రమోహన్, తదితరులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. పెగడపల్లి మండలంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లోక మల్లారెడ్డి, నాయకులు గుర్రం తిరుపతిరెడ్డి, మడిగెల తిరుపతి, బోగ లక్ష్మీనారాయణ, మడిగెల మనోహర్, రాజయ్య, కంబాల ముని, తదితరులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. వెల్గటూర్ మండలంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాంచందర్‌గౌడ్, నాయకులు మూగల సత్యం, కొప్పుల సురేశ్, పెద్దూరి భరత్‌కుమార్, పోడేటి సతీశ్, కొప్పుల సాగర్‌ను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. మల్లాపూర్ మండలంలో ఆర్బీఎస్ మాజీ మండలాధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, టీఆర్ఎస్‌వై మండలాధ్యక్షుడు మేకల సతీశ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముద్దం శరత్‌గౌడ్, నాయకులు బండి లింగస్వామిగౌడ్, కోటగిరి రాజు, నవీన్, సురేశ్, రాకేశ్, తదితరులను పోలీసులు స్టేషన్‌కు తరలించారు. ఇబ్రహీంపట్నం మండలంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నేమూరి సత్యనారాయణ, సింగిల్ విండో మాజీ చైర్మన్ బద్ధం గోపీ, మండల కో-ఆప్షన్ సభ్యుడు చిన్నారెడ్డి, సోషల్ మీడియా మండల కో-ఆర్డినేటర్ జింక శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు రెబ్బటి రాజేందర్, నోముల రంజిత్‌రెడ్డి, రాజేందర్, నరేశ్‌గౌడ్ తదితరులను అరెస్టు చేసి, స్టేషన్‌కు తరలించారు. కథలాపూర్ మండలంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, మాజీ జడ్పిటీసీ నాగం భూమయ్య, గుండారపు గంగాధర్, కల్లెడ శంకర్, వద్దినేని నాగేశ్వర్‌రావు, ఎండీ రఫీ, నాంపెల్లి లింబాద్రి, రాయికంటి శేఖర్, తదితరులను అదుపులోకి తీసుకొని, స్టేషన్‌కు తరలించారు. రాయికల్‌లో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎలిగేటి అనిల్‌కుమార్, కౌన్సిలర్లు మ్యాకల కాంతారావు, తురగ శ్రీధర్ రెడ్డి, వల్లకొండ మహేశ్ గౌడ్, మారంపెల్లి సాయికుమార్, నాయకులు శ్రీరాముల సత్యనారాయణ, బాబా, పెండెల గణేశ్, సుతారి తిరుపతి, రాంచంద్రం, వినోద్, మహేశ్ తదితరులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. మేడిపల్లి మండలం కట్లకుంటకు చెందిన బీఆర్ఎస్ నాయకులు పన్నాల రాజేశ్వర్‌రెడ్డి, షేక్ హైమద్, భీమారం మండలం కమ్మరిపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఉదగిరి ఆదిరెడ్డి, తాలుకా గంగారాం, భీనవేని రెడ్డి, ఉరుమడ్ల చిన్న రాజంను అరెస్టు చేసి, స్టేషన్‌కు తరలించారు. కోరుట్ల మండలంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, మాజీ సర్పంచులు భాస్కర్‌రెడ్డి, వనతడుపుల అంజయ్య, కోరెపు రవి, మైనార్టీ పట్టణాధ్యక్షుడు ఫహీం, కౌన్సిలర్ పేర్ల సత్యం, మాజీ కౌన్సిలర్ బట్టు సునీల్, నాయకులు గోపాల్, అతిక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు.

రాయికల్: మండల కేంద్రంలో..

ఇబ్రహీంపట్నం: పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు

మల్లాపూర్: పోలీస్ స్టేషన్ ఆవరణలో బీఆర్ఎస్ నాయకులు

మేడిపల్లి : పోలీస్‌స్టేషన్ ఆవరణలో బీఆర్ఎస్ నాయకులు

పెగడపల్లి: పోలీస్ స్టేషన్‌లో ఉన్న బీఆర్ఎస్ నాయకులు

ఎంఈవో పోస్టులు భర్తీ చేయాలి

జగిత్యాల, సెప్టెంబర్ 13: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎంఈవో పోస్టులను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని తపస్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య కోరారు. జగిత్యాల అర్బన్ మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులతో శుక్రవారం ఆయన సంఘం సభ్యత్వం నమోదు చేయించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా బాధ్యులు ప్రవీణ్ రావు, సురేందర్, మండలాధ్యక్షుడు రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

కుండీలోని నీటిని పారబోస్తున్న పారిశుధ్య సిబ్బంది

మారుతీనగర్, సెప్టెంబర్ 13: పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు ధరిచేరవని మున్సిపల్ కమిషనర్ మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా 4వ వార్డులోని కాలనీలను సందర్శించి కుండీల్లో నిల్వ ఉన్న నీటిని పారిశుధ్య కార్మికులతో తొలగింపజేశారు. అలాగే, పట్టణ శివారులోని వట్టివాగు వద్ద పూడిక తీత పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ అధికారులు రత్నాకర్, మారు విష్ణు, జవాన్ ముజీబ్, నిజాం, అశోక్, నరేశ్, ప్రజాప్రతినిధులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

బాడీ ఫ్రీజర్ అందజేత

రాయికల్, సెప్టెంబర్ 13: మైతాపూర్ గ్రామానికి చెందిన బేతి బుచ్చిరెడ్డి జ్ఞాపకార్థం కుమారులు తిరుపతి రెడ్డి, సత్యనారాయణ రెడ్డి శుక్రవారం గ్రామ పంచాయతీకి బాడీ ఫ్రీజర్‌ను అందజేశారు. దాతలను కార్యదర్శి వేణు, గ్రామస్తులు అభినందించారు.

ముగిసిన మండల స్థాయి పాఠశాలల క్రీడలు

రాయికల్/మల్యాల(కొడిమ్యాల), సెప్టెంబర్ 13: రాయికల్, కొడిమ్యాల మండల స్థాయి పాఠశాలల క్రీడలు శుక్రవారం ముగిసినట్లు ఎంఈవోలు గంగాధర్, అయిత శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ మండల కార్యదర్శి కృష్ణప్రసాద్, పీడీలు గంగాధర్, రాజగోపాల్, సుజాత, పీఈటీలు పాల్గొన్నారు.

నర్సన్న సన్నిధిలో విప్ పూజలు

ధర్మపురి, సెప్టెంబర్ 13: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శుక్రవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థానం సిబ్బంది స్వాగతం పలికారు. పూజల అనంతరం పండితులు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం అందజేసి సన్మానించారు. ఇక్కడ నాయకుడు దినేశ్ తదితరులున్నారు.

పెండింగ్ వేతనాలను చెల్లించాలి

మల్యాల(కొడిమ్యాల), సెప్టెంబర్ 13: గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కొడిమ్యాలలో శుక్రవారం సీఐటీయూ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

విద్యార్థులకు అభినందన

కోరుట్ల రూరల్/ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 13: మండల స్థాయి క్రీడా పోటీల్లో మాదాపూర్ జడ్పీ హెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ప్రధానోపాధ్యాయుడు బాజోజి శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు అభినందించారు. అలాగే, ఇబ్రహీంపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి క్రీడాపోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంపీటీసీల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు వెంకట్, పాఠశాల కమిటీ అధ్యక్షురాలు లావణ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

కోరుట్ల రూరల్: మాదాపూర్‌లో గెలుపొందిన బహుమతులతో విద్యార్థులు

గణనాథునికి ప్రత్యేక పూజలు.. అన్నదానాలు

మారుతీనగర్: బాలకిషన్ నగర్ వినాయక మండపంలో గణనాథుడికి సమర్పించిన 51 రకాల ప్రసాదాలు

మారుతీనగర్, సెప్టెంబర్ 13 : పట్టణంలోని బోయవాడలో మున్నూరుకాపు రైతు మిత్రసంఘం, ఆదర్శనగర్‌లో యంగ్ టైగర్ యూత్ గణనాథుడి మండపాల వద్ద భక్తులకు అన్నదానం చేశారు. హనుమాన్‌నగర్‌లోని యువసేన వినాయక మండపంలో మహిళలు కుంకుమార్చన, బాలకిషన్‌నగర్‌లోని వినాయక మండపంలో సరస్వతీ పూజలు, 51 రకాల నైవేద్యాలను గణనాథుడికి సమర్పించారు. వాసవీమాత ఆలయంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు వెండి వినాయకుడికి పంచామృతాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో ఆర్యవైశ్యమహాసభ జిల్లా అధ్యక్షుడు లింబాద్రి, పట్టణాధ్యక్షుడు రాంబాబు, మర్రి నందకిశోర్, గంగుల భూమానందం, తిరుపతి, వినిత్, అంజు, సాయిశివ, సన్నీ, అక్షయ్, ఆర్యవైశ్య, రైతు మిత్ర, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్/మల్లాపూర్/సారంగాపూర్, సెప్టెంబర్ 13: ధర్మారంలో శివసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, మల్లాపూర్ ఎస్ఐ కిరణ్‌కుమార్ ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నమెట్‌పల్లిలో ఆదర్శయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మహిళలు కుంకుమ పూజలు చేశారు. మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు కొత్తదాంరాజ్‌పల్లిలో రెడ్డీస్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద భక్తులకు అన్నదానం చేశారు. టీపీసీసీ డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు, యూత్ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో ఏర్పాటు చేసిన పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండపాల నిర్వాహకులు, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

కథలాపూర్: ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

మల్లాపూర్/కథలాపూర్, సెప్టెంబర్ 13: మల్లాపూర్ మండలం చిట్టాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు జౌడి రాజిరెడ్డి జిల్లా స్థాయి ఉత్తమ పురస్కారం అందుకోగా, శుక్రవారం పాఠశాల ఆవరణలో విశ్వపర్షిని ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త విష్ణువర్ధన్‌రాజు, ఉపాధ్యాయులు గణేశ్, భూమేశ్వర్, రవీందర్, నవీన్, సత్యనారాయణ, మొల్కియోర్ రెడ్డి, రమణ, ముజీఫ్, తదితరులు పాల్గొన్నారు. కథలాపూర్ మండలం ఊట్పల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు మామిడిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా స్థాయి ఉత్తమ పురస్కారం అందుకోగా భూషణరావుపేట సింగిల్‌విండో కార్యాలయంలో డైరెక్టర్లు, రైతు ఐక్యవేదిక నాయకులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, నాయకులు భూమయ్య, ముస్కు శ్రీనివాస్, బద్ధం మహేందర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, గంగాధర్ పాల్గొన్నారు.

నేడు మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

వెల్గటూర్, సెప్టెంబర్ 13: ధర్మారంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా శనివారం వెల్గటూర్ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరవుతారని కాంగ్రెస్ అధ్యక్షుడు శైలేందర్‌రెడ్డి తెలిపారు.

నేటి నుంచి ఉపాధి హామీ సామాజిక తనిఖీ

వెల్గటూర్, సెప్టెంబర్ 13: మండలంలో చేపట్టిన ఉపాధి హామీ పనులపై శనివారం నుంచి సామాజిక తనిఖీలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలో సామాజిక తనిఖీ బృందాలు, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో అంబుడ్స్ పర్సన్ కృష్ణారెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి చిన్నయ్య, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి దేవేందర్ రెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎస్సార్పీ పాండురంగ, ఏపీవో అనిల్‌కుమార్, కార్యదర్శులు పాల్గొన్నారు.

గణేశ్ మండపాల్లో విప్ పూజలు

విప్‌ను సత్కరిస్తున్న గణేశ్ మండపం నిర్వాహకులు

పెగడపల్లి, సెప్టెంబర్ 13: మండల కేంద్రంలోని పలు గణేశ్ మండపాల్లో శుక్రవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విప్‌ను మండపాల నిర్వాహకులు శాలువాలతో సన్మానించి, స్వామి వారి ప్రసాదం, చిత్రపటాలు అందజేశారు.

కేజీబీవీ ప్రత్యేకాధికారికి సత్కారం


ప్రత్యేకాధికారి సునీత, అకౌంటెంట్ భవానిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పెగడపల్లి, సెప్టెంబర్ 13: పెగడపల్లి కేజీబీవీ ప్రత్యేకాధికారి సునీత హన్మకొండ జిల్లాకు బదిలీ కాగా, పాఠశాలలో శుక్రవారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రత్యేకాధికారికి వీడ్కోలు పలుకుతూ ఉపాధ్యాయులు, సిబ్బంది తీవ్ర భావోద్వేగానికి గురి కాగా, విద్యార్థినులు కన్నీటి పర్యంతమయ్యారు. అలాగే, పాఠశాల అకౌంటెంట్ భవాని బదిలీ కాగా, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎస్‌వో పద్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సత్కారం

మేడిపల్లి, సెప్టెంబర్ 13: భీమారంలోని బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు సంపత్‌కుమార్‌ను శుక్రవారం లయన్స్ యూత్ ప్రతిష్ఠించిన వినాయక మండపం వద్ద పూలమాల, శాలువాతో సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. అలాగే, ఏఎల్ఎంగా ఉద్యోగోన్నతిపై వెళ్తున్న కొత్తూరి సురేశ్‌ను పూలమాల, శాలువాతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. నాయకులు రఘు, రాజు, నరేశ్, ఎండీ రాజబోస్, యూత్ సభ్యులు పరమేశ్, నాగరాజు, గంగనర్సయ్య, అజయ్, శివ, రంజిత్, మనోజ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు

వెల్గటూర్, సెప్టెంబర్ 13: ఎండపల్లి మండలంలోని పలు పాఠశాలల్లో శుక్రవారం ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరికిరణ్, సంఘం నాయకులు నాగం రమేశ్, బంగారి సదానందం, మామిడిపల్లి రవీందర్, చొప్పదండి శంకర్, గాలేటి శ్రీనివాస్ రెడ్డి, ఇనుగుర్తి మునీందర్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన తునికాకు సరఫరా చేయాలి

జగిత్యాల, సెప్టెంబర్ 13: బీడీ కార్మికులకు నాణ్యమైన తునికాకు సరఫరా చేయాలని లేబర్ కమిషనర్ కార్యాలయంలో బీడీ కార్మిక సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. బీడీ కార్మిక సంఘం జిల్లా నేతలు మహ్మద్ మౌలానా, ఎండీ ముక్రం, రాములు, కిరణ్ కుమార్, రాజగంగు, సత్తయ్య, ధర్మయ్య, వంశీకృష్ణ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

రాయికల్, సెప్టెంబర్ 13: రాయికల్ మండలం కైరిగూడెం పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్‌ను సస్పెండ్ చేసినట్లు ఎంపీడీవో బింగి చిరంజీవి తెలిపారు. పంచాయతీ కార్యదర్శిపై వచ్చిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.

నూతన కార్యవర్గం

మల్యాల, సెప్టెంబర్ 13: అంబేద్కర్ మాల మహానాడు సంఘం మండల కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ముద్దమల్ల స్వామి, ఉపాధ్యక్షులుగా శ్రీహరి, ఆకుల గంగాధర్, నీరటి రమేశ్, వేల్పుల భూమయ్య, ప్రధాన కార్యదర్శిగా చెలుముల భూమేశ్, కోశాధికారిగా గడ్డం రమేశ్, గౌరవ సలహాదారులుగా గౌతం కృష్ణారావు, జవ్వాజి శంకర్,రాజ లింగంతో పాటు పలువురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

రైతులకు రుణాలు అందజేత

రైతులకు చెక్కులు అందజేస్తున్న కేడీసీసీబీ డైరెక్టర్ రాంచందర్ రావు

సారంగాపూర్, సెప్టెంబర్ 13: బీర్‌పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయ ఆవరణలో శుక్రవారం కేడీసీసీబీ డైరెక్టర్, సహకార సంఘ అధ్యక్షుడు ముప్పాల రాంచందర్ రావు రైతులకు కొత్త రుణాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షుడు పూరడి కొమురెల్లి, మందాటి సాగర్, కార్యదర్శి అయ్యోరి తిరుపతి, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

క్యాంటీన్‌ను ప్రారంభించిన అనంతరం లబ్ధిదారులతో డీఆర్డీవో రఘువరన్

మల్యాల, సెప్టెంబర్ 13: రామన్నపేటలో మహిళా శక్తి పథకంలో భాగంగా వేములవాడ అరుణ ఏర్పాటు చేసిన హోటల్‌ను శుక్రవారం డీఆర్డీవో రఘువరన్ ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు డీఆర్డీవో చరణ్‌దాస్, స్త్రీనిధి ఆర్ఎం భూకైలాస్, ఏపీఎం చిన్న రాజయ్య, సీసీలు గంగారాజం, మల్లేశం, ప్రభాకర్, కృష్ణమోహన్, పుష్పలత పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

సారంగాపూర్, సెప్టెంబర్ 13: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేకాధికారులు కృషి చేయాలని సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల ఎంపీడీవోలు గంగాధర్, లచ్చాలు సూచించారు. సారంగాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో, బీర్‌పూర్ రైతువేదిక ఆవరణలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవోలు మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు సమన్వయంతో పని చేస్తూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. గృహజ్యోతి కోసం ఈనెల 17 నుంచి ప్రారంభమయ్యే ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవచ్చని ట్రాన్స్‌కో ఏఈ సతీశ్ తెలిపారు. కాగా, ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఈ సమావేశాల్లో ఏఈ తిరుపతి నాయక్, ఎంఈవో భీమయ్య, ఎంపీవోలు శశిధర్ రెడ్డి, రామకృష్ణరాజు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

మల్యాల: గర్భిణులకు సీమంతం చేసిన డీఎంహెచ్‌వో, ఐసీడీఎస్ అధికారులు

మల్యాల, సెప్టెంబర్ 13: మండల కేంద్రంలోని రైతు వేదికలో మల్యాల సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులు అధికారులతో కలిసి పోషన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా వైద్యాధికారి షమీయొద్దీన్ హాజరై మాట్లాడారు. గర్భిణులు పోషకాహారం తీసుకుంటే పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉంటుందని చెప్పారు. అనంతరం గర్భిణులకు సీమంతం, చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేశారు. కార్యక్రమంలో సీడీపీవో వీరలక్ష్మి, వైద్యాధికారి రాధ, ఎంపీడీవో అవునూరి స్వాతి, సూపర్‌వైజర్లు శనిగరపు శారద, గాజుల పవిత్ర, సుధారాణి, ఉమ, మహేశ్వరీ, సుభద్ర, జానకీ, జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్/మేడిపల్లి, సెప్టెంబర్ 13: సంగెం-శ్రీరాంపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసం వేడుకల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ, గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రజిత, మేరి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. భీమారం అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో మమత, సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

మల్యాల, సెప్టెంబర్ 13: కొండగట్టు దిగువన ఓ గుడిసెలో అక్రమంగా నిల్వ చేసిన 70 క్వింటాళ్ల రేషన్ బియాన్ని పోలీసులు, రెవెన్యూ, సివిల్ సప్లయ్ అధికారులు పట్టుకున్నారు. బియ్యాన్ని సివిల్ సప్లయ్ గోదాంకు తరలించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మల్యాల ఎస్ఐ నరేశ్, సివిల్ సప్లయ్ నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఎఫ్ఐ నర్సింహస్వామి, ఆర్ఐ తిరుపతి, పోలీసులు ప్రసాద్, నర్సింగరావు పాల్గొన్నారు.

గణేశ్ నిమజ్జనానికి ముమ్మర ఏర్పాట్లు

మెట్‌పల్లి, సెప్టెంబర్13: పట్టణంలో వినాయక విగ్రహాల నిమజ్జనానికి మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రెండు రోజుల కిందట కలెక్టర్ సత్యప్రసాద్ గణనాథులను నిమజ్జనం చేసే వట్టివాగు ప్రాంతాన్ని పరిశీలించిన విషయం తెలిసిందే. పది అడుగుల లోతు పూడిక తీసి, నిమజ్జనానికి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో వట్టివాగు వద్ద పూడిక తీత పనులు, ఇతరాత్ర ఏర్పాట్లు చకచకా కొనసాగుతున్నాయి. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ మోహన్ ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి దిశా, నిర్దేశం చేశారు.

యువత ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి


గణేశ్ మండపంలో పూజలు చేస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ

మేడిపల్లి, సెప్టెంబర్ 13: యువత ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ సూచించారు. పోరుమల్ల గ్రామంలో ప్రతిష్ఠించిన గణనాథులను శుక్రవారం ఆమె దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కట్లకుంట, కొండాపూర్, భీమారం, వెంకట్రావుపేట, వల్లంపల్లి, మన్నెగూడెం, లింగంపేట, కల్వకోట తదితర గ్రామాల్లో మహ